

# పని చేసే స్థలంలో స్త్రీలు

ఆశిష్ రాయచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే

ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ & ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ సింది.
మొదటి ఎడిషన్ ముద్రించబడింది: సెప్టెంబర్ 2007
సవరించిన సంస్కరణ: మే 2020
మొదటి తెలుగు ఎడిషన్: ఫిబ్రవరి 2021

Contact Information:
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout, 2nd Block,
Kalyan Nagar, Bangalore 560 043 Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: apcwo.org

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.
Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.
Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం
మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి apcwo.org/give వెబ్‌సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో ''ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం'' అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా
ఆల్ పీపుల్స్ చర్చ్ నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# విషయ సూచిక

# విషయసూచిక

1. స్త్రీలు ఆఫీసుల్లో పనిచేయడం సరైనదేనా?.....1

2. పనిచేసే స్త్రీలు కుటుంబాన్ని, పనిని, తమ ఆధ్యాత్మిక జీవితాన్ని ఎలా సమన్వయం చేసుకోగలరు?.....8

3. ఉద్యోగ స్థలంలో ఎదురయ్యే సవాళ్ళతో స్త్రీలు ఎలా వ్యవహరించాలి?.....12

4. ఇద్దరూ సంపాదించే కుటుంబాలలో వచ్చే సమస్యలు, పరిష్కారాలు.....16

# 1. స్త్రీలు ఆఫీసుల్లో పనిచేయడం సరైనదేనా?

పని చేసే స్థలంలో స్త్రీలు అనే అంశాన్నిగూర్చి నేను మాట్లాడాలని ఉద్దేశించిన మొదటిసారి, నా భార్య ఏమీ, ''ఈ అంశం మీద మాట్లాడడానికి నీకే విధంగా అర్హత ఉన్నదని నీకనిపిస్తుంది?'' అని అడిగింది. ''నేను ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకు చదువుతాను, ఈ అంశం గురించి బైబిల్ ఏమి చెబుతుందో కనుగొని, అది శ్రోతలకు చెబుతాను, అంతే'' అని నేను జవాబిచ్చాను. కాబట్టి, ఇక్కడ నేను చెప్పేది నా స్వానుభవం నుండి కాదు గాని అచ్చంగా నా వాక్యధ్యానం నుండి వచ్చిందే. లేఖనానుసారంగా ఈ అంశాన్ని తీసుకుని, దానిని మన జీవితాలకు అన్వయించుకోవడం మనం నేర్చుకుందాం!

స్త్రీలు ఆఫీసుల్లో పనిచేయవచ్చా? దీని గురించి ప్రజలకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు ''చేయవచ్చు'' అంటే, కొందరు ''చేయకూడదు! స్త్రీలు ఇంట్లో ఉండాలి గాని బయటకు అడుగుపెట్టకూడదు'' అంటారు. వారి అభిప్రాయాలను సమర్థించుకోవడానికి వారు లేఖనాలను కూడా ఎత్తి చూపవచ్చు. కాని దీని గురించి బైబిల్ దృక్పథం ఏమిటో తెలుసుకుందాం.

## స్త్రీలపై లేఖన దృక్పథం

ఆదికాండము 2:18
మరియు దేవుడైన యెహోవా -నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు, వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదు ననుకొనెను.

స్త్రీ ఎందుకు సృజించబడింది? దేవుడు స్త్రీని రెండు సామాన్యకారణాలతో సృజించాడు- పురుషునికి సహకారిగా, సహాయంగా ఉండడానికి. ఆమె అతనికి ''సాటియైన సహాయం''గా ఉండాలి. హెబ్రీలో దాని అర్థం ''వేరొక భాగం'' అనీ లేక ''సమాన హోదాగల వ్యక్తి'' అని. కాబట్టి స్త్రీ పురుషునిపై ఆధారపడిన వ్యక్తిగా కాకుండా అతనితో సమానంగా ఉండడానికి సృజించబడింది. అలా స్త్రీ పురుషులు ఒకరితో ఒకరు సమానంగా సృజించబడ్డారు. కాబట్టి స్త్రీ పురుషుల మధ్య ఉండాల్సిన సంబంధం ఇచ్చిపుచ్చుకొనేదిగా ఉండాలని ఉద్దేశించబడింది. వారు ఒకరికొకరు ''సహకారులు, తోడు''గా ఉండాలి. కాని పాపంలో పడినప్పుడు ఇదంతా మారిపోయింది.

ఆదికాండము 3:16
ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను, వేదనతో పిల్లలను కందువు, నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును అతడు నిన్ను ఏలునని చెప్పెను.

దేవుడు మొదటిగా స్త్రీ పురుషులను సమాన హోదా గలవారుగానే రూపించాడు కాని పాపంలో పడిన రోజునుండి, స్త్రీ పురుషునికంటె తక్కువగా మారింది. తన భర్తయెడల ఆమెకు కోరిక, ఆశ కలిగింది, అతడు ఆమెను పరిపాలించేవాడయ్యాడు. కాబట్టి పాపంలో పడడంవల్ల, ఈనాడు పురుషాధిక్య ప్రపంచంగా మారింది. ఇది పతనమైన స్థితియే గాని దేవుడు ఉద్దేశించిన స్థితి కాదు. కాని శుభవార్త ఏమిటంటే, క్రీస్తు తన విమోచన కార్యంద్వారా, స్త్రీని పురుషునితో సమానంగా చేసేశాడు. ఇప్పుడు క్రీస్తులో స్త్రీయని పురుషుడని లేదు. ''ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసు క్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు'' (గలతీ 3:28).

ఇప్పుడు స్త్రీ పురుషులిద్దరూ కృపా జీవితంలో సహవారసులే (గ్రీకు అర్థం ''సమానంగా పాలుపొందేవారు'').

1 పేతురు 3:7
అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారై యున్నారని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి.

దేవుని విషయాలలో స్త్రీ సమానమైన భాగం కలిగి వుందని ఇప్పుడు పురుషుడు అర్థం చేసుకోవాలి. అయితే, ఇంకా విమోచించబడని పతనమైన లోకంలో, పురుషుడు ఇంకా ఆధిపత్యం చెలాయించడం ప్రధానంగా చూస్తాం. లోకం ఇంకా పూర్తిగా విమోచింపబడలేదు కాబట్టి ఈ విధానం ఇంకా కొనసాగుతుంది.

## బైబిల్లోని స్త్రీలు

మనం దేవుని వాక్యాన్ని ధ్యానించినప్పుడు, చరిత్ర అంతటా దేవుడు స్త్రీలను, వారి గృహాలకు బయట, భిన్నమైన సామర్థ్యాలతో వాడుకున్నాడని కనుగొంటాం. త్వరగా ఉదాహరణల జాబితా చూద్దాం.

## ప్రవక్త్రి మిర్యాము

నిర్గమ 15:20
మరియు అహరోను సహోదరియు ప్రవక్తియునగు మిర్యాము తంబురను చేతపట్టుకొనెను. స్త్రీలందరు తంబురలతోను నాట్యముతోను ఆమె వెంబడి వెళ్ళగా...

## ప్రత్యక్షపు గుడారాన్ని కట్టడంలో సహకరించిన స్త్రీలు

నిర్గమ 35:22,25-26
22 స్త్రీలుగాని పురుషులుగాని యెవరెవరి హృదయములు వారిని ప్రేరేపించెనో వారందరు యెహోవాకు బంగారు అర్పించిన ప్రతివాడును ముక్కరలను, పోగులను, ఉంగరములను, తావళములను, సమస్తవిధమైన బంగారు వస్తువులను తెచ్చిరి.
25 మరియు వివేక హృదయముగల స్త్రీలందరు తమ చేతులతో వడికి తాము వడికిన నీలధూమ్ర రక్తవర్ణములుగల నూలును సన్ననార నూలును తెచ్చిరి.
26 ఏ స్త్రీలు జ్ఞానహృదయము గలవారై ప్రేరేపింపబడిరో వారందరు మేకవెండ్రుకలను వడికిరి.

## స్త్రీలకు దేవుని వాక్యాన్ని నేర్పించాలని దేవుడు కోరడం

ద్వితీయోపదేశకాండము 31:12
మీ దేవుడైన యెహోవాకు భయపడి యీ ధర్మశాస్త్ర వాక్యములన్నిటిని అనుసరించి నడుచుకొనునట్లు పురుషులేమి స్త్రీలేమి పిల్లలేమి నీ పురములలోనున్న పరదేశులేమి వాటిని విని నేర్చుకొనుటకై అందరిని పోగుచేయవలెను.

## దెబోరా

ప్రవక్త్రి అయిన దెబోరా, ఇశ్రాయేలులో న్యాయాధిపతిగా కూడా ఉంది (న్యాయాధి 4:4).

## యాయేలు

ఒక పురుషుని తలపై మేకు దిగగొట్టడంతో ఇశ్రాయేలీయులకు గొప్ప విజయాన్ని సాధించిపెట్టిన గృహిణి యాయేలు (న్యాయాధి 4:21).

## యెరూషలేము ప్రాకారములు తిరిగి కట్టుటలో దేవుడు స్త్రీలను ఉపయోగించుకున్నాడు.

నెహెమ్యా 3:12
వారిని ఆనుకొని యెరూషలేములో సగమునకు అధిపతియైన హల్లోహెషు కుమారుడైన షల్లూమును అతని కుమార్తెలును బాగుచేసిరి.

## ఎస్తేరు

దేవుని ప్రజలకు విమోచన తెచ్చిన రాణి ఎస్తేరు.

యేసుకు పరిచర్య చేసిన స్త్రీలు

కొత్త నిబంధనలో యేసుకు పరిచర్య చేసిన స్త్రీలనుగురించి మనం చదువుతాం.

మార్కు 15:41
ఆయన గలిలయలో ఉన్నప్పుడు వీరాయనను వెంబడించి ఆయనకు పరిచారము చేసినవారు. వీరు కాక ఆయనతో యెరూషలేమునకు వచ్చిన ఇతర స్త్రీలనేకులును వారిలో ఉండిరి.

లూకా 8:1-3
1 వెంటనే ఆయన దేవుని రాజ్యసువార్తను తెలుపుచు, ప్రకటించుచు, ప్రతి పట్టణములోను ప్రతి గ్రామములోను సంచారము చేయుచుండగా
2 పండ్రెండుమంది శిష్యులును, అపవిత్రాత్మలును వ్యాధులును పోగొట్టబడిన కొందరు స్త్రీలును, అనగా ఏడు దయ్యములు వదలిపోయిన మగ్దలేనే అనబడిన మరియయు, హేరోదు యొక్క గృహనిర్వాహకుడగు కూజా భార్యయగు యోహన్నయు, సూసన్నయు ఆయనతో కూడ ఉండిరి.
3 వీరును ఇతరులనేకులును, తమకు కలిగిన ఆస్తితో వారికి ఉపచారము చేయుచు వచ్చిరి.

## లూదియ

అపొ.కా. 16:14
అప్పుడు లూదియయను దైవభక్తిగల యొక స్త్రీ వినుచుండెను. ఆమె ఊదారంగు పొడిని అమ్ము తుయతైర పట్టణస్థురాలు. ప్రభువు ఆమె హృదయము తెరచెను గనుక పౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచెను.

ఫిలిప్పీలో వ్యాపారస్తురాలైన లూదియ, ఊదారంగు వస్త్రాలు అమ్మేది. ఫిలిప్పీలో సంఘస్థాపనకై దేవుడు ఆమె ఇంటిని తెరవడానికి వాడుకున్నాడు. ''వారు చెరసాలలోనుండి వెలుపలికి వచ్చి లూదియ యింటికి వెళ్ళిరి; అక్కడి సహోదరులను చూచి, ఆదరించి బయలుదేరిపోయిరి'' (అపొ.కా. 16:40).

## అకుల ప్రిస్కిల్ల

అపొ.కా. 18:1-4
1 అటు తరువాత పౌలు ఏథెన్సు నుండి బయలుదేరి కొరింథునకు వచ్చి, పొంతు వంశీయుడైన అకుల అను ఒక యూదుని, అతని భార్యయైన ప్రిస్కిల్లను కనుగొని వారియొద్దకు వెళ్లెను.
2 యూదులందరు రోమా విడిచి వెళ్లిపోవలెనని క్లౌదియ చక్రవర్తి ఆజ్ఞాపించినందున, వారు ఇటలీ నుండి క్రొత్తగా వచ్చినవారు.
3 వారు వృత్తికి డేరాలు కుట్టువారు. పౌలు అదే వృత్తి గలవాడు గనుక వారితో కాపురముండెను. వారు కలిసి పనిచేయు చుండిరి.
4 అతడు ప్రతి విశ్రాంతి దినమున సమాజ మందిరములో తర్కించుచు, యూదులను గ్రీసు దేశస్థులను ఒప్పించుచు నుండెను.

అకుల, ప్రిస్కిల్ల అనేవారు గుడారాలు చేసే వ్యాపారస్తులైన దంపతులు. వారు పౌలు పరిచర్యలో భాగస్వాములు. కనీసం మరో మూడు ఇతర ప్రదేశాల్లో పౌలు వారిని తన సహపనివారుగా పేర్కొన్నాడు (రోమా 16:3; 1కొరింథి 16:19; 2తిమోతి 4:19).

# ఫీబే, యూనియా, ఇతర స్త్రీలు

రోమా 16:1-7
1 కెంక్రేయలో ఉన్న సంఘ పరిచారకురాలగు ఫీబే అను మన సహోదరిని, పరిశుద్ధులకు తగినట్లుగా ప్రభువునందు చేర్చుకొని,
2 ఆమెకు మీవలన కావలసినది ఏదైన ఉన్న యెడల సహాయము చేయవలెనని ఆమెనుగూర్చి మీకు సిఫారసు చేయుచున్నాను. ఆమె అనేకులకును నాకును సహాయురాలై యుండెను.
3 క్రీస్తు యేసునందు నా జతపనివారైన ప్రిస్కిల్లకును, ఆకులకును నా వందనములు చెప్పుడి.
4 వారు నా ప్రాణము కొరకు తమ ప్రాణములను ఇచ్చుటకైనను తెగించిరి. మరియు, వారి యింట ఉన్న సంఘమునకును వందనములు చెప్పుడి. నేను మాత్రము కాదు అన్యజనులలోని సంఘముల వారందరు వీరికి కృతజ్ఞులై యున్నారు.
5 ఆసియాలోని క్రీస్తుకు ప్రథమఫలమై యున్న నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు.
6 మీకొరకు బహుగా ప్రయాసపడిన మరియకు వందనములు.
7 నాకు బంధువులును నా తోడి ఖైదీలునైన అంద్రొనీకుకును, యూనీయకును వందనములు. వీరు అపొస్తలులలో ప్రసిద్ధికెక్కినవారై, నాకంటె ముందుగా క్రీస్తునందున్నవారు

ఫీబే అనే సంఘపెద్ద, సంఘంలోని కొన్ని విషయాలకు నియమించబడింది. యూనియా అనే అపొస్తలురాలు పౌలుతో పనిచేసింది. పౌలుతో కలసి పనిచేసిన ఇతర స్త్రీలు కూడా ఉన్నారు. అతడు వారిని ''...సువార్త పనిలో నాతోకూడ ప్రయాసపడిన వారు'' అని పేర్కొన్నాడు (ఫిలిప్పీ 4:3).

సాంప్రదాయం ప్రకారం ఇంటిలోనే పనిచేస్తారు అనే నేపథ్యం నుండి, దేవుడు తన పనిలో ఉపయోగించుకున్న స్త్రీలలో కొందరిని గురించిన క్లుప్త జాబితా ఇది.

## ఒక స్త్రీ ప్రాథమిక పిలుపు

తన భర్తకు భార్యగా, పిల్లలకు తల్లిగా, ఇంటిని కాచేదిగా ప్రాథమిక పిలుపు కలిగినది స్త్రీ అని బైబిల్ చాలా స్పష్టంగా చెబుతుంది.

1 తిమోతి 5:14
కాబట్టి యౌవనస్త్రీలు వివాహము చేసికొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశమియ్య కుండవలెనని కోరుచున్నాను.

''గృహాన్ని నడిపించేది'' గ్రీకు 'ఓయ్కొడిస్పోటియో' = కుటుంబానికి శిరస్సు (అంటే పాలించేది), ఇంటిని నడిపించేది.

తీతు 2:4-5
4 యౌవన స్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును స్వస్థబుద్ధి గలవారును పవిత్రులును ఇంట ఉండి పనిచేసికొను వారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు,
5 మంచి ఉపదేశము చేయువారునై యుండ వలెననియు బోధించుము.

''ఇంటిని కాచేవారు'' గ్రీకు 'ఓయ్కొరోస్' 'ఓయ్కొస్' (నివాసము కుటుంబం, గృహం), 'ఉరోస్' (కావలివాడు) నుండి వచ్చింది.

కాబట్టి 'ఓయ్కోరోస్' = ఇంటివద్ద ఉండేది, అంటే గృహిణి, (ఇంటిని బాగా చూచేది), ఇంటిని కాపాడేది.

స్త్రీ ఇంటి పనులన్నీ నిర్వహిస్తూ, ఇంటికి నాయకురాలిగా ఉండేది. ఇక్కడ ఆమె సరియైన సమతుల్యం ఎలా సాధించింది? అలా అయితే ఒక స్త్రీ బయటిపనుల్లో (ఆఫీసులో) పాల్గొనడం సరియేనా? జవాబు ''అవును''.

## ఆఫీసులో స్త్రీ పాత్ర

- స్త్రీలు ఆఫీసుల్లో పనిచేయకూడదని బైబిల్లో ఎక్కడా ప్రత్యేకంగా చెప్పలేదు. బైబిల్ ప్రకారమైన వ్యాఖ్యాన విధానంలో, ఏదైనా విషయాన్ని బైబిల్ వ్యతిరేకించకపోతే, దానికి సంబంధించిన ఇతర లేఖనాల పరిధిలో సరైన నిర్ణయం చేసుకోవడానికి దేవుడు అనుమతిస్తున్నాడని అర్థం.

ఉదాహరణకు, ''నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే'' అని దేవుడు అన్నాడు. అంతేకాని వైద్యుని దగ్గరకు వెళ్ళవద్దు, మందులు తీసుకోవద్దు అని ఆయన చెప్పలేదు. కాని కొందరు దీన్ని తప్పుగా వ్యాఖ్యానించారు. మనం స్వస్థత కోసం దేవునివైపే చూడాల్సిన అవసరం ఉంది, కాని మనకు ఆరోగ్యం బాగా లేనపుడు, వైద్యుని వద్దకు వెళ్ళడం లేక మందులు తీసుకోవడం తప్పు కాదు. అదేవిధంగా, స్త్రీ ప్రాథమిక పిలుపు, తన భర్తకు భార్యగా, పిల్లలకు తల్లిగా, ఇంటికి కాపుదలగా ఉండడమేనని దేవుడు చెప్పాడు. కాని ఒక స్త్రీ వ్యాపారం చేయకూడదు అని దేవుడు చెప్పలేదు. కాబట్టి లేఖనాలను తప్పుగా వ్యాఖ్యానించకూడదు.

- కృపావరాలు స్త్రీ, పురుష భేదం లేకుండా అనుగ్రహించబడ్డాయి.

రోమా 12:6-8
6 మన కనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక,
7 ప్రవచన వరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము. పరిచర్యయైతే పరిచర్యలోను,
8 బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగి యుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను.

నాయకత్వం, నిర్వహణ, బోధ, ప్రవచనం, గొప్ప ఆర్థిక సామర్థ్యాలు వరములుగా గల స్త్రీలు అనేకమంది ఉంటారు. ఈ వరములు స్త్రీయని పురుషుడనే ఆధారంతో ఇవ్వబడలేదు. ఈ వరములు పనిచేసే స్పష్టమైన ప్రదేశాలు, పరిస్థితులు, ఇంటి బయట, పనిచేసే చోట పనిచేయాల్సి ఉందేమో.

సామెతలు 31లో వర్ణించబడిన స్త్రీని చూస్తే, ఇంటివద్ద ఆమె నైపుణ్యాలను బట్టి మాత్రమే కాక, ఇంటి బయట కార్యక్రమాలలో కూడా ఆమె చురుకుగా పాల్గొన్నదని చూపుతున్నాయి. అందులో కొన్ని ఆమె వ్యాపారంలో కూడా ఉన్నదని స్పష్టంగా

సూచిస్తున్నాయి. ఎందుకంటే ఆమెకు వాటిలో వరములు ఇవ్వబడి, దేవుని కృపచే ఆమె వాటిని చేయగలుగుతుంది.

సామెతలు 31:16,19,24
16 ఆమె పొలమును చూచి దానిని తీసికొనును. తాము కూడబెట్టని ద్రవ్యము పెట్టి ద్రాక్షతోట యొకటి నాటించును.
19 ల ఆమె పంటెను చేత పట్టుకొనును. తన వ్రేళ్లతో కదురు పట్టుకొని వడుకును.
24 ఆమె నార బట్టలు నేయించి అమ్మును.

- కుటుంబానికి సంబంధించిన తన బాధ్యతలను పురుషుడు త్యజించినపుడు లేక వాటిని చేయకుండా తప్పించుకున్నపుడు

ఇది తండ్రిలేని లేక భర్త కనబడకుండా పోవడం వంటి పరిస్థితిని గూర్చి చెప్పవచ్చు. ఇలాంటి పరిస్థితిలో, పెంచాల్సిన పిల్లలుంటే, స్త్రీ బయటికి వెళ్ళి, సంపాదించి, కుటుంబాన్ని నడిపించి, నిర్వహించే స్వేచ్ఛ కలిగి వుంటుంది. ''కాబట్టి యౌవన స్త్రీలు వివాహము చేసికొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశమియ్యకుండవలెనని కోరుచున్నాను'' అనే పౌలు సూచన ఇక్కడ చెప్పి (1తిమోతి 5:14), ఆమెను ఇంటిలోనే ఉండి కాకులచేత పోషించబడుతుందని ఆశించలేం!

- ఆర్థిక సంబంధమైన అవసరతలు ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితుల మధ్య అవసరం కావచ్చు

భర్త పనిచేయకుండా ఇంటివద్ద ఉన్నా లేక అతడు సంపాదించేది ఇంటి అవసరాలకు సరిపోయే పరిస్థితి లేకున్నా, అప్పుడు స్త్రీ బయటికి వెళ్ళి, పనిచేసి, ఆర్థికంగా సహాయపడుతూ ఇంటిని నిర్వహించాల్సి రావచ్చు.

## సమీక్ష

1. స్త్రీలు ఆఫీసులో పనిచేయడం సరైనదే అని మీరెలా చెప్పగలరు?

# 2. పనిచేసే స్త్రీలు కుటుంబాన్ని, పనిని, తమ ఆధ్యాత్మిక జీవితాన్ని ఎలా సమన్వయం చేసుకోగలరు?

కుటుంబాన్ని, పనిని, తమ ఆత్మీయ జీవితాన్ని సమతుల్యంగా నడిపించుకోవడం అనేది, ఉద్యోగం చేసే పురుషుల కంటే ఉద్యోగం చేసే స్త్రీలకు పెద్ద సవాలు. పురుషులు పనినుండి ఇంటికి వచ్చి, సేవను ఆశిస్తారు. కాని ఉద్యోగం చేసే స్త్రీలు బయటికి వెళ్ళి ఉద్యోగం చేయడమే కాక, తిరిగి ఇంటికి వచ్చినపుడు తన భర్త, పిల్లలకు సేవచేస్తూ మరలా పనిచేస్తారు.

## దేవుడు స్త్రీని ఒక వ్యక్తిగా విలువనిస్తాడు

లింగభేదాన్ని పక్కనపెడితే, దేవుడు వ్యక్తులుగా తమకు విలువనిస్తాడని స్త్రీలు గుర్తుపెట్టుకోవాలి. ఆది 3:16 ప్రకారం, పాపంలో పతనమైనప్పుడు వచ్చిన శాపాలలో ఒకటి, స్త్రీకి తన భర్తపట్ల వాంఛ కలుగుతుంది అనేది. దాని ఫలితంగా, తన గుర్తింపుకు ఆధారంగా ప్రతి స్త్రీ తన భర్తపై ఆధారపడుతుంది. అతని ఇంటిపేరును కూడా తన పేరు ముందు తగిలించుకుంటుంది. ఆమె సొంత విలువతో సహా ఆమె ప్రపంచం అంతా అతనినుండే వస్తున్నట్లు కనిపిస్తుంది.
స్త్రీలారా, మీలో ప్రతి ఒక్కరు మీ భర్తమీద నుండి కళ్ళు తిప్పుకొని, మీ దృష్టిని దేవునిపై ఉంచాలి. ఎందుకంటే ఆయన నిన్ను ఒక వ్యక్తిగా విలువనిస్తున్నాడు. మీ ఆశ దేవునిపై ఉండాల్సిన అవసరం ఉంది. మీ విలువ, గుర్తింపు కోసం ఆయన వైపు చూడండి.

గలతీ 3:28
ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు. యేసు క్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు.

దేవుని రాజ్యంలో స్త్రీ పురుష భేదం లేదు. విమోచన పొందినవారుగా, దేవుడిచ్చిన ఆశీర్వాదాలు, అభిషేకం, వరములు, పిలుపు, పరిచర్య, పదవులు పొందడంలో స్త్రీ పురుషులిద్దరూ సమానమే.

1 కొరింథీ 11:3,11-12
3 ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాను.
11 అయితే ప్రభువునందు స్త్రీకి వేరుగా పురుషుడు వేడు పురుషునికి వేరుగా స్త్రీ లేదు.
12 స్త్రీ పురుషుని నుండి ఏలాగు కలిగెనో అలాగే పురుషుడు స్త్రీ మూలముగా కలిగెను, గాని సమస్తమైనవి దేవుని మూలముగా కలిగియున్నవి.

అదే భావనలో, తండ్రితో సమానహోదా కలిగి వున్నప్పటికీ క్రీస్తు తనకు తండ్రిని శిరస్సుగా చేసుకుని, భూమిమీద జీవించిన కాలంలో తనను తాను తండ్రి చిత్తానికి విధేయుడై, ఇష్టపూర్వకంగా లోబడినట్లు, పురుషుడు కూడా క్రీస్తును ఇష్టపూర్వకంగా తన శిరస్సుగా చేసుకున్నట్లే, స్త్రీకూడా తనను తాను పురుషుని శిరస్సుగా భావించి అతనికి లోబడాలి. దీనివల్ల ఏవిధంగాను ఆమె విలువను తగ్గదు లేక పురుషునికన్నా ఆమెను తక్కువదానిగా చేయదు. ప్రభువునందు స్త్రీ పురుషులిద్దరూ ఒకరిపై ఒకరు ఆధారపడినవారు (1కొరింథి 11:11). స్త్రీ పురుషులిద్దరూ తమ జీవితాన్ని, గుర్తింపును, మిగిలిన సమస్తమునూ ప్రభువును బట్టే పొందుతారు.

## మీ మొదటి ప్రేమను హత్తుకోండి

స్త్రీలారా, మీ మొదటి ప్రేమ మీ భర్తకు కాదు! మీరు ప్రాథమికంగా దేవునితో సన్నిహిత సంబంధాన్ని కట్టుకోవడానికి దృష్టిపెట్టాలి.

లూకా 10:38-41

38 అంతట వారు ప్రయాణమై పోవుచుండగా, ఆయన యొక గ్రామములో ప్రవేశించెను. మార్త అను ఒక స్త్రీ ఆయనను తన యింట చేర్చుకొనెను.

39 ల ఆమెకు మరియ అను సహోదరి యుండెను. ఈమె యేసు పాదముల యొద్ద కూర్చుండి ఆయన బోధ వినుచుండెను.

40 మార్త విస్తారమైన పనిపెట్టుకొనుట చేత తొందరపడి, ఆయన యొద్దకు వచ్చి - ప్రభువా, నేను ఒంటరిగా పనిచేయుటకు నా సహోదరి నన్ను విడిచిపెట్టినందున నీకు చింతలేదా? నాకు సహాయము చేయుమని ఆమెతో చెప్పుమనెను.

41 అందుకు ప్రభువు -మార్తా, మార్తా, నీవనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందరపడు చున్నావు గాని అవసరమైనది ఒక్కటే.

ఈ వాక్యభాగంలో మార్త ఒక సాధారణ గృహిణికి సాదృశ్యం. ఆమె వంటపని చేస్తూనే యేసుకు సేవ చేయడంపై దృష్టిపెట్టింది. కాని యేసు ఆమెను విశ్రాంతి తీసుకుని, తన పాదములయొద్ద కూర్చుండి, మరియ చేసే పని చేయమని చెబుతున్నాడు. స్త్రీలారా, మీ ప్రాధాన్యత ''మార్త''గా తయారవ్వడానికి ముందు ''మరియ''గా ఉండాలి. అంటే, మీరు యేసు పాదాలవద్ద కూర్చునే ''మరియ''గా ఉండి, మీ భర్తను ఇంటివద్ద పనిచేసే ''మార్త''గా చేయవచ్చని కాదు! అలా చేస్తే మీరు మీ బాధ్యతలో విఫలమైనట్లు. మీరు రెండూ చేయాలి.

## భార్యగా, తల్లిగా, గృహిణిగా మీ ప్రాథమిక పిలుపును నెరవేర్చండి

ఉద్యోగం చేసే అనేకమంది స్త్రీలకు ఇది పెద్ద సవాలు. ఆఫీసులో, వారు చేసే పనికి ప్రతి నెలా జీతం పొందుతారు. అలాగే వారి పనిని బట్టి కొన్ని బహుమానాలు, గుర్తింపు లేక పదోన్నతి పొంది, తాము ఏదో సాధించామనే భావనను పొందుతారు. మరొకప్రక్క ఇంటిలో, వీటిలో ఏవీ స్త్రీలకు దొరకవు. కాని స్త్రీలు తమ ఈ ప్రాముఖ్యమైన పిలుపులో విఫలమైతే, ఉద్యోగం చేసేదగ్గర సాధించిన విజయం ఎందుకూ అక్కరరాదు.

గమనిక: మీకింకా పెళ్ళికాకపోతే, ఇది మీకు ఇప్పుడే వర్తించదు అనేది స్పష్టమే. లేక మీరు వయస్సులో పెద్దవారైతే, మీరు ఇప్పటికే దీన్ని నెరవేర్చివుంటారు.

## క్రీస్తు శరీరంలో మీ పిలుపును హత్తుకోండి

స్త్రీలారా, మీ ఉద్యోగంలో వచ్చిన పిలుపును హత్తుకోవడానికి ముందు, ప్రతి స్త్రీకి క్రీస్తు శరీరంలో ఒక స్థానం ఉందనే సంగతి మీరు గుర్తుపెట్టుకోవాలి. స్త్రీలు అది నిర్లక్ష్యపెట్టి లేక మర్చిపోయి ఆఫీసుకు పరుగెత్తే ధోరణి కలిగివుండే అవకాశం ఉంది. క్రీస్తు శరీరంలో కనబడని తల్లులు అనేకమంది నేడు ఉన్నారు. యౌవన స్త్రీలకు దైవికమైన మాదిరులుగా ఉండాల్సిన అనేకమంది స్త్రీలు దేవుని మందిరంలో కనబడడం లేదు ఎందుకంటే వారు ఉద్యోగాలతో తీరిక లేకుండా ఉన్నారు. ప్రతి స్త్రీకి క్రీస్తు శరీరంలో దేవునిచే నియమింప బడిన పరిచర్య ఉన్నది. క్రీస్తు శరీరంలో మీ పనిని కనుగొని, దాన్ని చేయండి!

## ఉద్యోగానికైన మీ పిలుపును హత్తుకోండి

ఉద్యోగం చేయడానికి పిలువబడిన స్త్రీలు, ఉద్యోగం కోసమైన తమ పిలుపును స్వీకరించి, దాన్ని హత్తుకొని, దాన్ని నెరవేర్చడం ద్వారా దేవుని రాజ్యానికి తమ వంతు ప్రత్యేకమైన పనిని చేయవచ్చు.

## ఆచరణాత్మక సూచనలు

- నీ హృదయం ఎక్కడ వుందో అర్థం చేసుకో: నీ హృదయం ఇంటిని బట్టి తృప్తిగా ఉంటే, అదేమీ తప్పు కాదు. మీరు పనిచేసే చోట ఒక ముద్ర వేయాలని మీ హృదయానికి అనిపిస్తే, అది బహుశా ఆలోచించాల్సిన విషయమే కావచ్చు.
- మీ వరములు, పిలుపులను ఎరగండి: ఉద్యోగం చేయడానికి దేవుడు మీకు తర్ఫీదునిచ్చి, వరములనిచ్చాడా? అప్పుడు దేవుడు నీకు అప్పగించిన వాటిని వృధా చేయవద్దు.
- మీ ప్రాధాన్యతలు ఎరగండి: ఉద్యోగం చేసేదగ్గర మీ ముద్ర వేయాలని మీ హృదయం కోరుకుంటున్నా, అలా చేయగలిగే సామర్థ్యం మీకు ఉన్నా, కొంతకాలం మీ ప్రాధాన్యతలు మీ పిల్లలపట్ల ఉండే అవకాశం ఉండడం సాధ్యమే. ముఖ్యంగా మీ పిల్లలు చిన్నవారైనప్పుడు ఇది మరింత సత్యం. మీ జీవితంలోని ఆ కాలాన్ని ఉద్యోగం చేయడానికి కాకుండా, మీ పిల్లల జీవితాల కోసం త్యాగపూరితంగా పెట్టుబడి పెట్టడానికి ఎంచుకోవచ్చు.
- మీ పరిమితులు ఎరగండి: మనలో ప్రతి ఒక్కరికీ భిన్నమైన సామర్థ్యాలుంటాయి. ఎంతవరకు మనం చేయగలుగుతాం, ఎక్కడ మనకు శక్తి ఉండదు అనేది మనం ఎరుగుదుము. మీ పరిమితులు మీకు తెలియాలి. భార్యగా, తల్లిగా, గృహిణిగా, ఉద్యోగం చేసే స్త్రీగా ఉండడం చాలా సవాలుతో కూడుకున్న విషయం. మీకు

> అన్నీ చూసుకోగలిగే సామర్థ్యం ఉంటే, ముందుకు వెళ్ళండి! లేకుంటే, మీ పరిధిలో మీరుండండి!

పనిచేయడానికి మీరు పిలవబడితే, అపరాధం చేసినట్లు భావించకండి. దేవుడు మీకు వరమునిచ్చి, కృపనిచ్చాడు. అంటే ఆయన మీరు ఉద్యోగం చేయాలని కోరుతున్నాడు అని అర్థం. కాబట్టి ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. గృహిణిగా ఉండడానికి పిలువబడితే, మీకు భార్య, తల్లి అని తప్ప, ''మేనేజర్'' అనో లేక ''సి.ఇ.వో'' అనో పేరు లేనందుకు, అవమానంగా భావించకండి. మీ మొదటి ప్రేమయైన దేవుని మీరు హత్తుకుంటే, మీ ప్రాథమిక పిలుపును మీరు హత్తుకుంటే, మీ ప్రతిఫలం గొప్పగా ఉంటుంది. దేవుడు మనలను అడిగేది అంతే. మీలో ప్రతి ఒక్కరూ దేవుని వ్యక్తిగత పిలుపును, నీ జీవితం కోసమైన ఆయన చిత్తాన్ని నెరవేర్చడమే ముఖ్యం అని గుర్తుపెట్టుకోండి.

## సమీక్ష

1. ప్రభువునుండి తన జీవితాన్ని, గుర్తింపును నిర్వచనాన్ని హత్తుకొనేటట్లు ఒక స్త్రీ చేయగలగే కొన్ని విషయాలు ఏమిటి?

# 3. ఉద్యోగ స్థలంలో ఎదురయ్యే సవాళ్ళతో స్త్రీలు ఎలా వ్యవహరించాలి?

## వత్తిడి

ఈ భాగం స్త్రీ పురుషులిద్దరికీ అన్వయిస్తుంది. ఇంటిలోను, ఉద్యోగం చేసేచోట మనకు బాధ్యతలు ఉన్నందున, మనందరమూ వత్తిడి అనుభవిస్తాం. నా జీవితాన్ని చూస్తే, ఇంటిని, సంఘాన్ని నిర్వహించాల్సి రావడంవల్ల, వత్తిడిని తట్టుకొని, సహించడానికి రెండు విషయాలు సహాయపడ్డాయి:

- ప్రభువుపై ఆధారపడడం నేర్చుకోవడం.

యెషయా 26:3
ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతి గలవానిగా కాపాడుదువు.

''సమస్యాత్మక పరిస్థితులు'' రాక తప్పవని ఒప్పుకోవలిసిందే `వాటిని తలపోయడానికి బదులు` వాటికంటే గొప్పవాడైన ప్రభువును గూర్చి తలపోయడం మనకు మేలు. ఆయన తుఫానులకు పైగా ఉన్న రాజు. కాబట్టి అలలమీద, తుఫానుల మీద నివసించడం మాని, వాటన్నిటికన్నా పైగా ఉన్న రాజువైపు చూస్తే, ఆయన మనలను సంపూర్ణ సమాధానంతో ఉంచుతాడు. కొన్నిసార్లు నేను కూడా నా సమాధానాన్ని కోల్పోయి వత్తిడికి లోనౌతుంటాను. కాని నేను ఆ స్థితిలో ఎక్కువసేపు ఉండను. నన్ను నేను వెనక్కి తెచ్చుకుని, తుఫానులపై అధికారం గల ప్రభువుపై నా మనస్సును లగ్నం చేస్తాను.

- దేవుని వాక్యాన్ని ధ్యానించడం నేర్చుకోవడం

దేవుని వాక్యాన్ని ధ్యానించడం వత్తిడిని బాగా తగ్గిస్తుంది. ఏదైనా ఒక విషయం మీకు వత్తిడిని, చికాకును కలిగిస్తుంటే, ఆ పరిస్థితిని గూర్చి దేవుని వాక్యాన్ని మీరు ధ్యానించండి. మీరలా చేస్తుండగా, అది మీలో భయానికి బదులు విశ్వాసాన్ని నింపుతుంది. భయం వత్తిడిని కలిగిస్తుంది. విశ్వాసం ధైర్యాన్ని పుట్టిస్తుంది, మీకు విశ్రాంతి పొందడానికి సహాయం చేసి, సమాధానంగా ఉంచుతుంది.

## పోటీ

- ఆరోగ్యకరమైన పోటీ మంచిదే.

నీవు 100 మీటర్ల పరుగుపందెంలో పరుగెత్తినపుడు, మీరు మారుమనస్సుపొంది, ఆత్మతో నింపబడి, భాషలు మాట్లాడే, దయ్యములు వెళ్ళగొట్టే క్రైస్తవుడవయినా, నీతోపాటు పోటీలో పరుగెత్తే వారికి చేతులను పట్టుకొని పరుగెత్తాలని ఆశించలేవు. పరుగు మొదలుపెట్టి, ముగించేవరకు నీవు నీ బలమంతా ఉపయోగించి పరుగెత్తాలి. ఆరోగ్యకరమైన పోటీ, నీలోని శ్రేష్ఠమైనదాన్ని బయటకు తెస్తుంది. అదేవిధంగా ఉద్యోగం చేసేదగ్గర కూడా పోటీ ఉండడం పరవాలేదు. కాని సరియైన మార్గంలో పోటీ పడు, ఫలితంకోసం దేవుని వైపు చూడు.

కొలస్సీ 3:22-24
22 దాసులారా, మనుష్యులను సంతోషపెట్టు వారైనట్టు కంటికి కనబడవలెనని కాక, ప్రభువునకు భయపడుచు శుద్ధాంతఃకరణ గలవారై, శరీరమును బట్టి మీ యజమానులైన వారికి అన్ని విషయములలో విధేయులై యుండుడి.
23 ప్రభువు వలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరుగుదురు గనుక,
24 మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్పూర్తిగా చేయుడి, మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులై యున్నారు.

ఉద్యోగం చేసేదగ్గర యథార్థంగా, నైతిక విధానంలో పోటీపడడంలో తప్పేమీ లేదు. యథార్థత ఎల్లప్పుడూ గెలుస్తుంది!

## పురుష దురహంకారము, లింగ వివక్ష

అనేక సంస్థలలో, పురుషులకు మాత్రమే పదోన్నతి ఇవ్వాలనే రాయబడని నియమాలు ఉంటాయి. ఈ వివక్ష అనేకమంది స్త్రీలకు అనుభవపూర్వకంగా తెలిసి వుండవచ్చు. అలాగే ఒకే పదవిలో ఉన్న స్త్రీలకు పురుషులకు వేతనాలలో తేడా ఉంటుంది. మీరలాంటి పరిస్థితిలో ఉంటే, పోరాడవద్దు. ప్రభువు వైపు చూడండి, ఆయన యొద్దనుండే మీకు ఉన్నతి కలుగుతుందని జ్ఞాపకం చేసుకోండి, మీ చేతిపనిని వర్ధిల్లజేయడానికి దేవుడు సమర్థుడని నమ్మండి. మీ దారిలోనుండి ఎవరిని తప్పిస్తే మీ అభివృద్ధికి ఆటంకం ఉండదో ఆయనకు తెలుసు.

కీర్తన 75:6-7
6 తూర్పు నుండియైనను పడమ నుండియైనను అరణ్యము నుండియైనను హెచ్చు కలుగదు.
7 దేవుడే తీర్పు తీర్చువాడు ఆయన ఒకని తగ్గించును, ఒకని హెచ్చించును.

## లైంగిక వేధింపులు

మీ యజమానికి మీరు లైంగికంగా సహకరించకపోతే, పదోన్నతికి మీకు అవకాశాలు ఉండవనే పరిస్థితిలో మీరెప్పుడైన ఉన్నారా? అలాంటి విషయాలలో లొంగిపోవడానికి వత్తిడులు ఉన్నపుడు, మీరు స్థిరంగా నిలబడి "వద్దు!" అని చెప్పండి. లొంగకండి, రాజీపడకండి. పవిత్రంగా నిలవండి. శుద్ధులుగా నిలవండి. వివాహితులు, ఏదేమైనా సరే, మీ భర్తలకు నమ్మకస్థులుగా ఉండండి.

- మీరు పనిచేసే చోట దేవుడే మీ సంరక్షణ.

కీర్తన 3:3
యెహోవా, నీవే నాకు కేడెముగాను నీవే నాకు అతిశయాస్పదముగాను నా తల ఎత్తువాడవుగాను ఉన్నావు.

కీర్తన 27:1
యెహోవా నాకు వెలుగును రక్షణయునై యున్నాను, నేను ఎవరికి భయపడుదును? యెహోవా నా ప్రాణదుర్గము, ఎవరికి వెరతును?

- పద్ధతిగా వస్త్రాలను ధరించండి. ఇతరులను రెచ్చగొట్టే వస్త్రాలు ధరించకుండా, గౌరవప్రదంగా ప్రవర్తించండి.

తీతు 2:4-5
4 కుండునట్లు, యౌవన స్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును స్వస్థబుద్ధి గలవారును పవిత్రులును ఇంట ఉండి పని చేసికొనువారును
5 మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు, మంచి ఉపదేశము చేయువారునై యుండవలెననియు బోధించుము.

## వృత్తిని ఎంపిక

కొందరు స్త్రీలు కార్యక్రమాలు నిర్వహించడం (ఈవెంట్ మేనేజ్‌మెంట్), మనోరంజనం, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి వృత్తులలో ఉంటారు. అలాంటి వృత్తులలో పాపం అధికంగా ఉందని మీరు వాటికి దూరంగా పారిపోనవసరం లేదు. మీకు నచ్చినా నచ్చకపోయినా, చెడు అనేది అన్ని పరిశ్రమలలోను, సంస్థలలోను ఉంది! మనలను లోకంలో ఉండమని యేసు చెప్పాడు, లోకంనుండి పారిపొమ్మని కాదు. ఈ సూత్రాన్ని మీ వృత్తికి అన్వయించండి.

యోహాను 17:14-18
14 వారికి నీ వాక్యమిచ్చి యున్నాను. నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు గనుక లోకము వారిని ద్వేషించును.
15 నీవు లోకములో నుండి వారిని తీసికొనిపొమ్మని నేను ప్రార్థించుటలేదు గాని దుష్టుని నుండి వారిని కాపాడుమని ప్రార్థించుచున్నాను.
16 నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు.
17 సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము. నీ వాక్యమే సత్యము.
18 నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితిని.

మీ వృత్తి, మీ విశ్వాసం, ప్రవర్తన, వ్యక్తిత్వం, శీలం, యథార్థతలతో రాజీపడడానికి బలవంతం చేస్తే, అప్పుడు మీరు ఆ పదవినుండి అదే పరిశ్రమలోని వేరొక పదవికి మారిపొండి. యేసుకోసం, మీరు ఒప్పింపబడిన దానికోసం నిలబడండి. మార్పు తీసుకురండి. మీ సంస్థలో మార్పుకు ప్రతినిధిగా మారండి.

ప్రజలున్నచోట మీరుండాలని దేవుడు కోరుకుంటున్నాడు. ఎందుకంటే వారితో మాట్లాడడానికి, మీ స్వరం కావాలి. వారిని తాకడానికి మీ చేతులు కావాలి, ప్రేమను

చూపించడానికి మీ జీవితం ఆయనకు కావాలి. పరిసరాలు నైతికంగా సవాలు చేస్తున్నప్పటికీ, అక్కడే ఉండి, భిన్నంగా ఉండండి. అయితే ఆ వాతావరణం మీమీద ప్రభావం చూపకుండా, మీరు దానిమీద ప్రభావం చూపేలా ఆత్మీయంగా బలంగా ఉండేటట్లు చూచుకోండి.

## సమీక్ష

1. మీరు పనిచేసేచోట, ఒక స్త్రీగా మీరు ఎదుర్కొనే సాధారణ సవాళ్ళను ఎలా జయించారో జ్ఞాపకం చేసుకోండి.

# 4. ఇద్దరూ సంపాదించే కుటుంబాలలో వచ్చే సమస్యలు, పరిష్కారాలు

భార్య, భర్త ఇద్దరూ ఉద్యోగాలు చేస్తే, కొన్ని ప్రమాదాలు, అపాయాలు ఉన్నాయి:

## ప్రమాదాలు

ఒకరిమీద ఒకరు ఆధారపడడం కాకుండా స్వేచ్ఛ, స్వావలంబన

భార్యభర్తలిద్దరికీ వేరువేరు బాంకు అకౌంట్లు, వేర్వేరు కార్లు, క్రెడిట్ కార్డు, ఇంకా అలాంటివి ఉన్నపుడు, వారు కలసికట్టుగా ఉండడానికి బదులు మరింత స్వేచ్ఛగా ఉంటారు.

భార్యభర్తల మధ్య పోటీ

ఒకే పరిశ్రమలో పనిచేసే భార్యాభర్తలు ఒకరితో ఒకరు పోల్చుకోవడం మొదలుపెట్టి, జీతాల విషయంలో, తమ పదవుల విషయంలో పోటీపడటం ఆరంభించే అవకాశం ఉంది.

## పనిచేసే చోటుతో పెళ్ళివంటి అనుబంధం పెట్టుకోవడం

"ప్రమాణం చేస్తున్నాను" అని పెండ్లి సమయంలో చెప్పిన కొందరు భార్యభర్తలు, తరువాత రోజు ఉద్యోగం చేస్తున్న చోటికి వెళ్ళి "నీకు కూడా ప్రమాణం చేస్తున్నాను" అని అంటారు. తమ సమయమంతా పనిచేసే చోట గడిపి, తాము పనిచేసే చోటును పెండ్లిచేసుకున్నట్లుగా ఉంటారు!

## ఎక్కువ డబ్బు కాని తక్కువ సమయం

ముఖ్యమైన పనులు కలసి చేయడానికి మీకు ఎక్కువ డబ్బు అవసరమా లేక ఎక్కువ సమయమా? ఈ విషయానికొచ్చేసరికి భార్యభర్తలు తప్పనిసరిగా ఎంపిక చేసుకోవాలి. డబ్బు ఎన్నటికీ కొనలేని అనేక విషయాలున్నాయి. మంచి భార్య/భర్త లేక మంచి

పిల్లలను మనకు కొని ఇవ్వలేదు. కలసి సమయం గడపడం ద్వారా ఒక మంచి కుటుంబాన్ని కట్టుకుంటాం. బోధించి, పెంచి, తర్ఫీదునిస్తే పిల్లలు మంచి పిల్లలౌతారు.

## విపరీతంగా పనిచేసే స్త్రీలు

రెండు సంపాదనలున్న కుటుంబంలో, ఇంటా, బయటా పనిచేసేదిగా స్త్రీ మారిపోవడం సర్వసాధారణం. తద్వారా ఆమె విపరీతమైన పనితో అలసిపోతుంది. బార్యభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే, ఇంటి బాధ్యతలలో భర్త కూడా తగినంత భాగం పంచుకోవాలి. అలా చేసినపుడే అతని భార్యపైన పని వత్తిడి తగ్గుతుంది.

# రెండు సంపాదనలున్న కుటుంబంలో తీసుకోవాల్సిన చర్యలు

## నిజమైన విలువను అర్థం చేసుకోవడం

మీరు సర్వలోకాన్ని సంపాదించి, మీ ఇంటిని, కుటుంబాన్ని, పిల్లలను పోగొట్టుకుంటే, మీరు నిజమైన విలువను కోల్పోయినట్లే. ఈ రోజుల్లో మనం అత్యంత ఎక్కువగా అభిమానించే పారిశ్రామిక వేత్తలు విడాకులు తీసుకున్నవారు, రెండవ, మూడవ పెండ్లి చేసుకున్నవారే. వారు పరిశ్రమలను అద్భుతంగా మార్చివేసి వుండవచ్చు, గొప్ప కార్పొరేషన్లు కట్టి వుండవచ్చు, ప్రపంచఖ్యాతి పొంది వుండవచ్చు కాని వాళ్ళ కుటుంబాలు కూలిపోయాయి. పెళ్ళి అనే ఒక్క భార్య ఉన్న ''సంస్థ''ను వాళ్ళు ఎందుకు నిర్వహించలేక పోయారా అని మనకు ఆశ్చర్యం కలిగే అవకాశం ఉంది! వారు తమ సొంత ఇండ్లను నిర్వహించలేకపోవడం ఎంతో విచారకరం. ఏది ఎక్కువ విలువైనదో మనం ఎంచుకోవాల్సివుంది - చక్కని దాంపత్యం, దైవికమైన పిల్లలు కావాలా లేక లోకం మెప్పు కావాలా!

## సమయాన్ని సమతుల్యం చేయడానికి చేతనైనంత ప్రయత్నం చేయాలి

సవాళ్ళు, వత్తిడులు ఎంత ఎక్కువగా ఉన్నా, మన సమయాన్ని, శక్తిని సరిగ్గా పంచుకోవడానికి మనం చేతనైన ప్రయత్నం చేయాలి. దేవునితో సమయం, ఇంటివద్ద గడిపే సమయం, దేవుని మందిరంలో గడిపే సమయం, పనిచేసే దగ్గర గడిపే సమయం. ఈ విషయాన్ని అమీ నాకు తరచూ జ్ఞాపకం చేస్తుంది, నేను ప్రతిసారి పరీక్షించుకోవడానికి ప్రయత్నిస్తాను.

## ఇద్దరి శక్తిని పెంపొందించుకోవడం

ప్రసంగి 4:9-12
9 ఇద్దరి కష్టముచేత ఉభయులకు మంచి ఫలము కలుగును గనుక ఒంటిగాడై యుండుటకంటె ఇద్దరు కూడియుండుట మేలు.
10 వారు పడిపోయినను ఒకడు తనతోడి వానిని లేవనెత్తును. అయితే ఒంటరిగాడు పడిపోయిన యెడల వానికి శ్రమయే కలుగును, వాని లేవనెత్తువాడు లేకపోవును.
11 ఇద్దరు కలిసి పండుకొనిన యెడల వారికి వెట్ట కలుగును. ఒంటరిగానికి వెట్ట ఏలాగు పుట్టును?

12 ఒంటరియగు నొకనిమీద మరియొకడు పడినయెడల ఇద్దరు కూడా వాని నెదరింపగలరు, మూడు పేటల త్రాడు త్వరగా తెగిపోదు గదా?

ఇద్దరి శక్తి ఉన్నపుడు, రెండంతల బలం ఉంటుంది, కాబట్టి మనం సాధించేది కూడా రెట్టింపు అవుతుంది. అన్ని విభాగాల్లో భార్యభర్తలు కలిసి రాగలిగితే, ఇద్దరూ కలిసి మరింత ఎక్కువగా సాధించవచ్చు. ఒంటరిగా చేసే ప్రయత్నాలకంటే గట్టిగా, మున్ముందుకు, మరింత ఉన్నతంగా ఎదగవచ్చు. భర్తలు ఇంటివద్ద తమ పాత్రను నెరవేర్చడానికి కూడా నేర్చుకోవాలి, ముఖ్యంగా భార్యలు కూడా బయట ఉద్యోగాలు చేస్తున్నపుడు.

మా సొంత జీవితాలలో, ఏమీ వైద్యురాలిగా తర్ఫీదు పొంది, తన ఉన్నత విద్యను కొనసాగిస్తున్నా, మా పిల్లలు పెద్దవారయ్యేంత వరకు తన వృత్తిని పక్కన పెట్టాలని నిర్ణయించుకుంది. అలా చేయడం సులువేమీ కాదు, కొన్నిసార్లు చాలా బాధాకరంగా కూడా ఉంటుంది. అయితే పిల్లలిద్దరూ, రోజంతా స్కూల్లో ఉండేటంత ఎదగగానే, అమీ నెమ్మదిగా తన ఉద్యోగానికి వెళ్ళడం ఆరంభించింది. తాను తన పిల్లలకు నిజంగా అవసరమైనపుడు, వారికోసం తనవంతు త్యాగం చేసిందని పూర్తి నమ్మకం తనకు ఉంది.

# సమీక్ష

1. రెండు సంపాదనలు ఉన్న కుటుంబాలు ఎదుర్కొనే సమస్యల విషయంలో మీరేం చేస్తారు?

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్థుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించ బడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, ''ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు'' పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎక్కౌంట్‌లో జమ చేయవచ్చు.

గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎక్కౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ apcwo.org/give లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.

మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక !

# Free Publications

A Church in Revival*
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks*
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change*
Code of Honor
Divine Favor*
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling*
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God*
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife*
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens*
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith *
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus *
The Night Seasons of Life
The Power of Commitment*
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power*
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

PDF versions of all the above books are available for free download from our church website at **apcwo.org/books**. Many of these books are also available in other languages. To request your free copy of these books, please send an email to **bookrequest@apcwo.org**

*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (**apcwo.org/sermons**), and many other resources you can use.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2.4,5, హెబ్రీ 2.3,4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్‌సైట్ www.apcwo.org/locations . చూడండి, లేక contact@apcwo.org. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. ''పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము'' అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

''ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును'' (అపొ.కా. 10:43).

''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9).

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.*


## DOWNLOAD THE FREE APP!

*Search for*

"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# ఆల్ పీపుల్స్ చర్చ్
# బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

మేము అందించే కోర్సులు

సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు
డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు
బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ apcwo.org/biblecollege ని దర్శించండి.

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్ ఫర్
థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా)
ద్వారా గుర్తింపు పొందినది

అసలు స్త్రీలు ఆఫీసుల్లో, ఆయా స్థలాల్లో పని చేయడం సరైనదేనా అనే విషయంలో విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొందరు దీనిని సమర్థిస్తే మరికొందరు "కుదరదు! స్త్రీలు తమ ఇళ్లలోనే ఉండాలి గానీ బయటికి రాకూడదు" అంటారు. తమ తమ అభిప్రాయాలను సమర్థించుకోడానికి ఆ యా వ్యక్తులు చివరికి లేఖనాలను కూడా ఎత్తి చూపుతారు.

ఒక స్త్రీ యొక్క ప్రాథమిక పిలుపు తన భర్తకు భార్యగా, తన పిల్లలకు తల్లిగా ఇంటిని చూసుకొనేదిగా ఉండడం. అలాగని ఒక స్త్రీ వ్యాపారం చేయకూడదని దేవుడు చెప్పలేదు. దేవుని వాక్యాన్ని చదివితే దేవుడు చరిత్ర అంతటిలో స్త్రీలను వారి ఇంటి బయట విభిన్నమైన పదవుల్లో వాడుకున్నాడు. స్త్రీలు ఆఫీసుల్లో, ఆయా చోట్ల పని చేయకూడదని బైబిల్లో ఎక్కడా నిర్దిష్టంగా చెప్పలేదు. బైబిలు వ్యాఖ్యానం ప్రకారం దేవుడు దేనినైనా నిర్దిష్టంగా వ్యతిరేకించక పోతే మనం దాని గురించి ఇతర లేఖనాలేం చెబుతున్నాయో పరిశీలించి వాటి పరిధిలో ఒక సరైన నిర్ణయం తీసుకోవాలని అర్థం.

స్త్రీలారా, ప్రజలెక్కడ ఉన్నారో మీరూ అక్కడ ఉండి వారికి మీ స్వరం వినిపించాలనీ, వారికి మీ ప్రేమను వెల్లడి చేయాలనీ దేవుడు కోరుతున్నాడు. కాబట్టి దేవుడు మిమ్మల్ని ఎక్కడ ఉంచితే ఆ పని స్థలంలో ఒక మార్పు తీసుకు రండి.

ఆశిష్ రాయిచూర్

All Peoples Church & World Outreach
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org